## రేపు కుమ్మర్ల తొలి బోనాలు

**కుమ్మర్లు భారీగా తరలిరావాలి**

**రేపాక రాంబాబు, సిలివేరు వెంకటేశ్**

అంబర్‌పేట, జూలై 5: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో బోనాల పండుగ సందడి ప్రారంభం కానుంది. దానిలో భాగంగా ఈ నెల 7న కుమ్మర్ల తొలి బోనాల జాతరను నిర్వహించనున్నట్లు బోనాల జాతర వ్యవస్థాపకులు రేపాక రాంబాబు, సిలివేరు వెంకటేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం నడి బొడ్డున్న ఉన్న ట్యాంక్ బండ్ శ్రీశ్రీశ్రీ కనకాల కట్టమైసమ్మకు ఆనవాయితిగా వస్తున్న 501 బోనాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించనున్నట్లు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఉన్న కుమ్మర్లందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బోనాలను బిందెల్లో కాకుండా కుండల్లో చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లనే పూజారులుగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీని కలిసిన నేతలు

సైదాబాద్, జూలై 5 : సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలను స్వీకరించిన పాటిల్ కాంతిలాల్ సుభాశ్‌ను శుక్రవారం పీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఆషాఢమాస మహంకాళి బోనాల ఉత్సవాలను పాతబస్తీలో సజావుగా జరగటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పాతబస్తీలో శాంతిభద్రత పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అందుకు తామంతా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ చందు, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లడ్డు పటేల్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

- నాడు కేసీఆర్ నర్సరీలలో పెంచిన మొక్కలు నేడు నాటుతున్నాం
- పచ్చదనాన్ని పెంపొందించాలి
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మంత్రాల చెరువు కట్టపై మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జూలై5: తెలంగాణ రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చేందుకు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచగా నేడు తెలంగాణ రాష్ట్రంలో అవే మొక్కలను నాటుతున్నామని మాజీ విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు కట్టపై అధికారికంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మొక్కలు నాటి నీళ్లు పోశారు. చెరువు చుట్టూ తిరిగి సుందరీకరణ పనులను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఎన్‌డీపీ పనులను పరిశీలించారు. చెరువు కట్టపై చేసే పనులపై అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. చెరువు చుట్టూ ఉన్న ఫెన్సింగ్ సరిగా వేయాలని పేర్కొన్నారు. చెరువులోకి మురుగు నీరు ఎందుకు వదులు తున్నారని అధికారులను అడిగారు. వారం రోజుల్లో ఎస్ఎన్‌డీపీ పనులు పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యేకు అధికారులు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో మురుగు నీరు చెరువులోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ఎవరు నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పనులు చేయించాలన్నారు. స్ట్రీట్ వెండర్స్ కోసం ఏర్పాటు చేసిన షెడ్డులను త్వరగా వారికి అప్పగించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటాలన్నారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడానికి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. నర్సరీలను కాపాడుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, ఏఈ శ్రీనివాస్, కార్పొరేటర్లు సిద్ధాల లావణ్య బీరప్ప, భూపాల్ రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి, భిక్షపతి చారి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మీర్‌పేట అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాల్‌రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేశ్ గౌడ్, శ్రీనివాస్ నాయక్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

**కోట్లాదిరూపాయలతో అభివృద్ధి..**

ఆర్కేపురం: శంకర్‌నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్ శంకర్‌నగర్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలనీల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వర్షాకాలం పోయేంత వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాలనీల్లో పారిశుధ్యం సమస్యల లోపించకుండా అధికారులు చూడాలన్నారు. కాలనీల్లో అభివృద్ధి పనులు జరిగేటప్పుడు కాలనీ ప్రజలు పర్యవేక్షించి అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రజలతో మమేకమై వారి సహకారంతో ముమ్ముందు మరింత అభివృద్ధి చేపడుతామని తెలిపారు. అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, ఆకుల అరవింద్, నాయకులు రిషి, సుధామ ఉన్నారు.

ఎస్ఎన్‌డీపీ నాలా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

శంకర్‌నగర్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఎమ్మెల్యే సబితకు బొకే అందజేస్తున్న ఎంపీటీసీలు

## ఎంపీటీసీల సేవలు భేష్

కందుకూరు, జులై 5 : ఎంపీటీసీల సేవలు వెలకట్టలేనివని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.ఎంపీటీసీల పదవీకాలం పూర్తి కావడంతో మండల పరిధిలోని మాజీ ఎంపీటీసీల మండల అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, దాసర్లపల్లి ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, మీర్‌ఖాన్‌పేట్, జైత్వారం ఎంపీటీసీలు కాకి రాములు, సురేశ్ ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా లాంటి సమయంలో అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొని అధికారులకు సహకరించారని తెలిపారు. మాజీ సర్పంచ్ తాండ్ర దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి



ఎల్వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, జూలై 5: పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతగానో తోడ్పాటునందిస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి సాయిభవానీనగర్ కాలనీకి చెందిన శివకుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతడిని నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించారు. చికిత్సకు అయ్యే ఖర్చును భరించలేని స్థితిలో ఉన్న కుటుంబసభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సీఎం సహాయనిధి ద్వారా లక్ష రూపాయల ఎల్వోసీని మంజూరు చేయించి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని అన్నారు. నాయకులు అనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, కాటెపాక రవి, ఇటికాల యాదగిరి, నిఖిల్‌గౌడ్ పాల్గొన్నారు.

## గృహజ్యోతి దరఖాస్తుల పరిశీలనకు సేవా కేంద్రాలు

ఎల్బీనగర్, జూలై 5: తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం కింద ప్రయోజనం పొందేందుకు ప్రజాపాలన అప్లికేషన్‌ల డేటాను సరిదిద్దడానికి సులభతరం చేసేందుకు ఎల్బీనగర్ సర్కిల్ లోని నాలుగు డివిజన్లలో నాలుగు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎల్బీనగర్ ఉప కమిషనర్ జకియా సుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్బీనగర్ సర్కిల్‌లోని వనస్థలిపురంలో ఎఫ్‌సీఐ కాలనీలోని వార్డు కార్యాలయం, హస్తినాపురం డివిజన్‌లో నందనవనం వార్డు కార్యాలయం, చంపాపేట డివిజన్‌లో చంపాపేట వార్డు కార్యాలయం, లింగోజిగూడా డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో దరఖాస్తులను పరిశీలన చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కాకతీయ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జూలై 5: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ ఇంటికి రెండు చొప్పున మొక్కలను నాటాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధి సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని కాకతీయ స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ డైరెక్టర్ రాధ, ప్రిన్సిపాల్ పరిమల, జోనల్ ఇన్‌చార్జి రమేశ్‌చంద్ర, నాయకులు పాతూరి శ్రీధర్‌గౌడ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దు

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న

సైదాబాద్, జూలై 5 : క్షేత్రస్థాయిలో ప్రజలకు పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి రోజు అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న అన్నారు. శుక్రవారం గ్రేటర్ కమిషనర్ అమ్రపాలి ఆదేశాల మేరకు ఐఎస్ సదన్ డివిజన్ల పరిధిల్లోని సింగరేణికాలనీ, ఖాజాబాగ్ ప్రాంతాల్లో ఆయన జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి పర్యటించి పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మలేరియా విభాగం సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ దోమలను అరికట్టేందుకు నివారణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంతోష్‌నగర్ సర్కిల్ ఏఎంహెచ్‌వో డాక్టర్ ఇర్షాద్ ఇక్బాల్, పారిశుధ్య నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యా రుణాలు విడుదల చేయాలి

ఆర్కేపురం, జూలై 5 : విదేశీ విద్యా రుణాలను వెంటనే విడుదల చేయాలని శుక్రవారం రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు తెలంగాణ బ్రాహ్మణ స్త్రీ శక్తి సభ్యులు పోస్ట్‌కార్డ్స్ వినతులు పంపించారు. శుక్రవారం ఆర్కే పురం డివిజన్ అల్కాపురిలో తెలంగాణ బ్రాహ్మణ స్త్రీ శక్తి సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. బ్రాహ్మణ సమాజ సంక్షేమంతో పాటు బ్రాహ్మణ పరిషత్ వివిధ పథకాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా టీబీఎస్ఎస్ఎస్ ప్రాంతీయ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, స్త్రీ శక్తి వ్యవస్థాపక అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ చాలా కాలంగా విదేశీ విద్యా రుణాలు పెండింగ్‌లో ఉండడం వల్ల ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న విద్యా రుణాలను విడుదల చేయాలని కోరారు. విదేశీ విద్యా రుణాలు విడుదల చేయాలనే ఉద్దేశంతో పోస్ట్ కార్డ్స్ ద్వారా వినతులు పంపించినట్లు వారు తెలిపారు. బ్రాహ్మణ సమాజ సంక్షేమం కోసం నిధులను కేటాయించాలన్నారు. స్త్రీ శక్తి సభ్యులు రాజేశ్వరి, ప్రత్యూషహరి, శ్రీలక్ష్మీ, సీతా కుమారి, అరుణ, సత్యవతి, కళ్యాణి, రాధిక, రాజలక్ష్మి, శిరీష. మాధవాయి, శ్రీలత, సారిక, శ్రావణి, రుక్మిణి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు పోస్ట్ కార్డ్స్ వినతులు పంపిస్తున్న స్త్రీ శక్తి సభ్యులు

## సత్తా చాటిన సిప్ అబాకస్ విద్యార్థులు

ఆర్కేపురం, జూలై 5 : ఇటీవల నిర్వహించిన తెలంగాణ ప్రాంతీయ స్థాయి సిప్ అబాకస్ అర్థమెటిక్ కాంటెస్ట్ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా 60 కేంద్రాల నుంచి 2100 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో కేవలం 11 నిమిషాల్లో 200 లెక్కలు చేయాల్సి ఉంటుంది. హోరా హోరీగా సాగిన ఈ పోటీలో సిప్ అబాకస్ వాసవీ కాలనీ విద్యార్థులు సత్తాచాటారు. వివిధ విభాగాల్లో 21 ట్రోఫీలు గెలుచుకున్నారు. కార్తికేయ (లెవల్ 7) చాంపియన్‌గా నిలిచారు. సిప్ వాసవీ కాలనీ సెంటర్‌లో గ్రాండ్ మాస్టర్స్ విజయవంతంగా పూర్తి చేసిన సహస్రరెడ్డి, మన్విత్, కార్తీక్, వేదాంత్‌రెడ్డి, కృనాల్ తేజావత్, అమితేశ్‌రెడ్డి, సుశాంత్, కార్తికేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలను, గ్రాండ్‌మాస్టర్స్‌ను సిప్ అబాకస్ వాసవీ కాలనీ కొత్తపేట్ నిర్వాహకురాలు సంధ్యారాణి విద్యార్థులను అభినందించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మాదన్నపేట, జూలై 5: మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చంచల్‌గూడ జూనియర్ కాలేజీ గేటు వద్ద గురువారం రాత్రి ఓ గుర్తు తెలియని మృత దేహం ఉన్నట్లు స్థానికులు తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవఖానకు మార్చురికి తరలించారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీవాణిఅంజన్

ఆర్కేపురం, జూలై 5 : డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ పేర్కొన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా శుక్రవారం కార్పొరేటర్ శానిటైజేషన్, ఇంజినీరింగ్, ఎంటమాలజీ, హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్‌బీ అధికారులతో కలిసి వెంకటేశ్వర కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వర్షాకాలం పోయేంత వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డివిజన్‌లో ఎటువంటి సమస్యలు ఉన్నాగాని సంబంధింత అధికారులు వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.

## విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వాలు

మలక్‌పేట, జూలై 5: దేశంలో విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, ఫలితంగా విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంద నవీన్, నాగరాజు అన్నారు. ఈ నెల 6న సంగారెడ్డిలో నిర్వహించనున్న పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్‌లో వారు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో అణగారిన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం-2020తో శ్రామిక వర్గాల పిల్లలు, పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యారంగంలో సైంటిఫిక్ టెంపర్ పెంచే విధానాన్ని కొనసాగించకుండా మూఢ విశ్వాసాలను నమ్మే విధంగా సిలబస్ ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి బడ్జెట్‌లో 20 శాతానికి బదులుగా 7.8శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని పునర్ నిర్మించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకు విద్యార్థిలోకం ఉద్యమించాలని అన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా సంస్కరణలు ప్రవేశపెట్టేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకునే ఈ సమావేశానికి విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరవ్వాలని వారు అన్నారు. పీడీఎస్‌యూ నాయకులు మధు, రమేశ్, హర్ష కిరణ్, సందీప్, హరీశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవలో ఆర్యవైశ్యులు ముందంజ

చంపాపేట, జూలై 5: సమాజ సేవ చేయటంలో ప్రథమ స్థానం ఆర్యవైశ్యులకే దక్కుతుందని కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ధర్మకర్త బిల్లకంటి కిరణ్ కుమార్ గుప్త అన్నారు. చంపాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఆర్యవైశ్య సంఘం భవనం ఎదుట ప్రతి అమావాస్య రోజు నిర్వహించే అన్న ప్రసాద వితరణలో భాగంగా శుక్రవారం అమావాస్య, సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆర్యవైశ్యులు అన్న దానం చేశారు. ముఖ్య అతిథిగా కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ పాలక మండలి ధర్మకర్త ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కిరణ్‌కుమార్ గుప్త పాల్గొని మాట్లాడారు. చంపాపేట ఆర్యవైశ్య సంఘం అన్నదాన కమిటీ కన్వీనర్ విజయ్‌నాథ్, అధ్యక్షుడు రవీందర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి బచ్చు మహేశ్‌గుప్తా, కార్యదర్శి ఊరె మధుసూదన్, నాయకులు గుండా విజయ రాములు గుప్తా తదితరుల పాల్గొన్నారు.

చంపాపేట నల్లపోచమ్మ, ఎర్రపోచమ్మ అమ్మవార్ల ఆలయం ఎదురుగా పౌరసరఫరాల దుకాణం ముందు మాతా అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ట్రస్ట్ చైర్మన్ భగవాన్‌జీ, రవిముదిరాజ్, సుశీల్‌కుమార్, సంతోష్‌లడ్డ, ప్రవీణ్, వెంకటేశ్, చింటు, రాజు, ష్నాన్వస్, అండేకారు వెంకటేశ్, శ్రీనివాస్, రాజేశ్ టింగ్‌లికర్, మనోహర్ నేత, సాయి రమేశ్ ముదిరాజ్, శ్రీనునాయక్, చందు, రాదేకుమార్ పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో అన్నదానం

మలక్‌పేట, జూలై 5: జేష్ఠ్య అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని అసోసియేషన్ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పొద్దటూరి రవీందర్, ఉపాధ్యక్షుడు తోట వెంకయ్య, ప్రధాన కార్యదర్శి రాముని రామనాథం, సభ్యుడు పాల మధుసూదన్ తోపాటు ఇతర రైస్ మిల్లుల యజమానులు, రామారావు, రవి పాల్గొన్నారు.

**దిల్‌సుఖ్‌నగర్ మారుతి మందిర్ ఆధ్వర్యంలో..**

జేష్ఠ్య అమావాస్యను పురస్కరించుకొని సామాజిక సేవా కార్యకర్తలు చంద్రశేఖర్ రెడ్డి, గాయత్రీ మెస్ బుజ్జినాయుడు, ఎదుగని రవీందర్, శ్రీపాద జోషి, గణేశ్, ధర్మేందర్, మల్లేశ్, గోవర్ధన్‌ల ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ మారుతీ మందిర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మూడువందల మందికి అన్నదానం చేశారు.

**మహంకాళి దేవాలయంలో ..**

ఎల్బీనగర్: అమావాస్య సందర్భంగా నాగోలు శ్రీ మహంకాళి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ బద్దం మహేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కందికంటి కన్నా గౌడ్, కోశాధికారి నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రావుల రాజు గౌడ్, సంయుక్త కార్యదర్శి చెరుకు గణేశ్ గౌడ్, పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ రెడ్డికి సన్మానం

సైదాబాద్, జూలై 5 :ఆత్మీయ సమ్మేళన సభలో పార్లమెంట్ ఎన్నికల్లో విజయానికి విశేషంగా కృషి చేస్తూ గెలుపునకు కష్టపడిన సైదాబాద్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్ రెడ్డిని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సన్మానించారు.

## ఎస్సీ సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి

ఆర్కేపురం, జూలై 5 : రంగారెడ్డి జిల్లా ఎస్సీ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సోషలిస్ట్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్ల మహేశ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ రామారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో పాటు డెంగీ ఫీవర్ లాంటివి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీ సుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో దుప్ప ట్లు, బెడ్ షీట్స్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అనుగుణంగా ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు ప్రాంతాల్లో నూతన సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

## హత్య కేసులో నిందితుల రిమాండ్

కందుకూరు, జూలై 5 : హత్య కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కందుకూరు పోలీస్ స్టేషన్ సీఐ సీతారామ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం... నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం పట్టిపల్లి గ్రామానికి చెందిన కాంచకట్ల పరమేశ్‌ను మండల పరిధిలోని కొత్త గూడ గ్రామానికి చెందిన అతడి భార్య స్నప్న, తల్లి గంధం సుక్కమ్మ, బండారి లలితలు కలిసి కర్రలతో హత్య చేశారు. ఈ సంఘటనలో ముగ్గురి పాత్ర ఉండటంతో వారిని శుక్రవారం అరెస్టు చేసి స్వప్న, సుక్కమ్మ, ల